# నిజమైన సబ్బాతీయుని నియమ నియామకకాలములు

సృష్టికర్త అయిన పరమతండ్రి ఆజ్ఞాపించిన ఆజ్ఞలలో అతి ప్రాముఖ్యమైన ఆజ్ఞ విశ్రాంతి దినము. ఇది సృష్టి ఆరంభమునందే ఇవ్వబడినది. ఆశీర్వదించి పరిశుద్ధపరచినది (ఆదికాండము 2:3) తరువాత దీనిని ఆచరించు విధానమును మోషేప్రవక్త ద్వారా పది ఆజ్ఞలలో నాల్గవ ఆజ్ఞగా ఆదేశించెను (నిర్గమ 20:8-11). కనుక ఆయన ప్రజలు పరిశుద్ధ సమాజముగా కూడి ఆత్మతోను సత్యముతోను ఆరాధించు దినము (లేవికాండము 23:2,3). అందువలన ప్రతీ సబ్బాయుడు ప్రతిష్ఠిత విశ్రాంతిదినమును వాక్యానుసారముగా సమాజముగా తప్పక కూడవలెను (హెబ్రీయులకు 10:24).

1. నిజమైన సబ్బాయుడు విశ్రాంతిదినమునకు ముందే ఆహారమును సిద్ధ పరచుకొనవలెను.........................................................నిర్గమ 16:23.
2. నిజమైన సబ్బాతీయుడు విశ్రాంతిదినమున తనయింద్లలలో అగ్నిరాజ బెట్టకూడదు...........................................................నిర్గమ 35:3.
3. నిజమైన సబ్బాతీయుడు విశ్రాంతిదినమున ఏ పనియు చేయకూడదు / చేయనివ్వకూడదు.............................................నిర్గమ 20:8-11.
4. నిజమైన సబ్బాతీయుడు దున్నుకాలమందైనను కోయు కాలమందైనను (విశ్రాంతి దినమున) పని చేయకూడదు........................................నిర్గమ 34:21.
5. నిజమైన సబ్బాతీయుడు విశ్రాంతిదినమున యే బరువును మోయకూడదు. ...........................................................................యిర్మియా 17:21.
6. నిజమైన సబ్బాతీయుడు విశ్రాంతిదినమున వ్యాపారము చేయకూడదు. ........ .......................................................................... యెషయా 58:13.
7. నిజమైన సబ్బాతీయుడు విశ్రాంతిదినమున అమ్మకపు వస్తువులనేగాని, భోజన పదార్థములనేగాని కొనకూడదు......................................నెహెమ్యా 10:31.
8. నిజమైన సబ్బాతీయుడు విశ్రాంతిదినము మనోహరమైనదనియు, ప్రతిష్ఠిత దినమనియు, ఘనమైనదనియు, ఇష్టమైన పనులు చేయకయు, లోక వార్తలు చెప్పుకొనకయు ఘనముగా ఆచరింపవలెను.........................యెషయా 58:13.
9. నిజమైన సబ్బాతీయుడు విశ్రాంతిదినమును వేశ్యలవలె సామాన్యదినముగా ఎంచకూడదు...............................................యెహెజ్కేలు 23:37-38.
10. నిజమైన సబ్బాతీయుడు విశ్రాంతిదినము ఎప్పుడు గతించిపోవునో అని ఎదురుచూడకూడదు..................................................ఆమోసు 8:5-6.

11. నిజమైన సబ్బాతీయుడు విశ్రాంతిదినమును అపవిత్రపరచకుండా, అది పరమతండ్రికి గురుతుగా, నిత్యనిబంధనగా, పరిశుద్ధముగా ఆచరింప వలెను.........................................................నిర్గమ 31:12-17
12. విశ్రాంతిదినమున ఆకలిగొని వెన్నులు తుంచి తినినను తప్పుకాదు...........
................................................................మత్తయి 12:1-14.
13. విశ్రాంతిదినమున స్వస్థపరచుట న్యాయము, మేలు చేయుట ధర్మము, ప్రాణరక్షణ ధర్మము.............................................మత్తయి 12:10-12 ; మార్కు 3:4.
14. విశ్రాంతిదినము మనుష్యులందరి కొరకై నియమింపబడెను........మార్కు 2:27.
15. విశ్రాంతిదినమునకు సర్వాధికారి, యాజమానుడైన యషువ మెస్సీయ చెప్పిన దానిని చేయవలెను........... మత్తయి. 12:8;మార్కు 2:28; లూకా 6:5 మార్కు 2:11,12.
16. మహాశ్రమలో పారిపోవు దినము విశ్రాంతిదినమున సంభవింపకుండా ప్రార్థించవలెను.
...................................................................మత్తయి 24:20.

**నిజమైన సబ్బాతీయుడు ప్రతి నియామకకాలములయందు తప్పక పరిశుద్ధ సమాజములో నుండవలెను. తప్పక సమాజముగా కూడవలెను.**

1. మొదటినెల 14వ దినము విశ్రాంతిదినము...................................లేవి 23:4,5.
2. పులియని రొట్టెల (పొంగని రొట్టెలు) పండుగలో మొదటిదినం విశ్రాంతి దినము, ఏడవ దినము విశ్రాంతి దినము: 15,16,17,18,19,20,21,.................లేవి 23:6-8.
3. పస్కా పండుగ గడచిన తరువాత విశ్రాంతిదినము మరుసటి దినము నుండి 50వ రోజున వారముల పండుగ (పెంతుకోస్తు విశ్రాంతి దినము)మూడవ నెలలో వచ్చును. ................................లేవి 23:9-21; ద్వితీయోప 16:9-10. అ॥కార్య 2:1.
4. ఏడవ నెలలో మొదటిదినము జ్ఞాపకార్థ శృంగధ్వని పండుగ విశ్రాంతిదినము ..........................................................................లేవి 23:23-25
5. యేడవ నెల పదియవదినమున పాపప్రాయశ్చిత్తార్థ మహావిశ్రాంతిదినము .....................................................................లేవి 23:27-32.
6. యేడవ నెల పదునయిదవ దినమునుండి పర్ణశాలల పండుగ దినములు వాటిలో మొదటి దినము విశ్రాంతి దినము. ఎనిమిదవ దినము విశ్రాంతిదినము: 15,16,17,18,19,20,21,22,...............................లేవి 23:34,35,39,40.
7. నెల నెల మొదటి దినము నెలపొడుపు విశ్రాంతిదినము..........సంఖ్య 28:11, 2.రాజులు 4:23; కీర్తనలు 81:3; కొలస్సీ 2:16
   నిజమైన సబ్బాతీయుడు పరమతండ్రిఒక్కడే అని నమ్ముతాడు త్రిత్వ సిద్ధాంతమును నమ్మడు.............. నిర్గమ 20:3, 1 కొరింథి 8:4,5, ఎఫెస్సీ 4:6.

నిజమైన సబ్బాతీయుడు రక్షకుని పరిశుద్ధ నామమును **(యషువ మెస్సీయ)** తప్ప వేరే అన్య నామములను అంగీకరించడు......................అ॥కార్య 2:38,4:12, 26:14.

*రక్షకుని యధార్థమైన నామము యషువ మెస్సీయ (హీబ్రూ బాషనందు)*

నిజమైన సబ్బాతీయుడు ఆయన వాక్యమును తప్ప ఆచారములను, మనుష్యుల పద్ధతులను అంగీకరించడు.... 1 యోహాను 1:1, అ॥ కార్య 4:19, అ॥కార్య 5:29. ఆయన ఆజ్ఞలననుసరించి నడిచినపుడే మనకు నీతి (ద్వితీ 6:25) కలుగును. శాస్త్రుల నీతి కంటెను పరిసయ్యుల నీతి కంటెను మీ నీతి అధికము కాని యెడల మీరు పరలోకరాజ్యములో ప్రవేశింపనేరరని మీతో చెప్పుచున్నాను. (మత్తయి 5:20)


వివరములకు సంప్రదించండి :

**A.O.T.L.E**

**మలికిపురం - 533 253,** ఫోన్ : 08862 - 227613 సెల్ : 9908831613